క్లుప్తంగా

వినతిపత్రం అందజేత


కవితకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అంబర్‌పేట: తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల కుటుంబాలు నేడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు సంక్షేమ సమితి అధ్యక్షుడు రూబీ స్టీవెన్‌సన్ కవితకు వివరించారు. సంక్షేమ సమితి ఉపాధ్యక్షుడు శిల్పి శశిధర్ ఉన్నారు.

జీవో 142ను రద్దు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్యనాయక్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖలోని జీవో నెంబర్ 142ను రద్దు చేయాలని పారా మెడికల్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె.యాదయ్య నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5న పారా మెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 'ఛలో డైరెక్టరేట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వైద్యారోగ్య రంగం, ఉద్యోగులకు నష్టం చేకూర్చే ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు డాక్టర్ బి.రమేష్, లాలూ ప్రసాద్, కె.సాయిరెడ్డి, రాజశేఖర్, బలరామ్, శ్యామ్‌సుందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, భరత్ సత్యనారాయణ, చంద్రప్రకాష్ తదితరులున్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కాచిగూడ: ముంబైలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్–2023 పోటీల్లో కేర్‌మోడల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని 6 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్, 3 కాంస్య పతకాలను సాధించారని కరాటే మాస్టర్ కల్యాణ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన బర్కత్‌పురలో మాట్లాడుతూ.. ముంబై అందేరి స్పోర్ట్స్ గ్రౌండ్‌లో జరిగిన రెండో అంతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో 6 దేశాల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా విజేతలను ఆయన అభినందించారు.

శాంతిమార్గం గొప్పది

చిక్కడపల్లి : శాంతిమార్గం గొప్పదని వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ వైఎస్ఆర్ మూర్తి అన్నారు. ట్రస్ట్, హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఇండియా ఆధ్వర్యంలో గాంధీజయంతి వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం చిక్కడపల్లిలో గాంధీ పీస్ అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన పలువురు ప్రముఖులు రేణుకాప్రభాకర్, భారతి, తదితరులకు అవార్డులను ప్రదానం చేసి సన్మానించారు. అహింసా మార్గంతో దేశం నుంచి ఆంగ్లేయులను తరిమికొట్టిన మహనీయుడు గాంధీజీ అని మూర్తి కొనియాడారు. శహనాఖాన్, రామగౌడ్, కిరణ్, శ్రీదేవి తదితరులున్నారు.

మూతపడిన హౌసింగ్ బోర్డు షటర్స్ తెరిపించాలని వినతి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్‌లోని బాగ్‌లింగంపల్లిలో గత 12 ఏళ్లుగా మూతపడిన హౌసింగ్ బోర్డుకు సంబంధించిన షాపులను తెరిపించాలని కోరుతూ.. మంగళవారం రోడ్డు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. హౌసింగ్ బోర్డు షాపుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి జనార్దన్ తదితరులున్నారు.

కుప్పకూలిన వాటర్ ట్యాంకర్


క్రేన్ సాయంతో ట్యాంకర్‌ను తొలగింపజేస్తున్న దృశ్యం

నల్లకుంట: విద్యానగర్ లక్కీ కేఫ్ చౌరస్తా సిగ్నల్స్ వద్ద ఓ వాటర్ ట్యాంకర్ డ్రైవర్ క్యాబిన్ మధ్యన ఒక్కసారిగా విరిగిపోవడంతో వాహనం అక్కడే నిలిచిపోయింది. దీంతో మంగళవారం ఉదయం ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. స్పందించిన ట్రాఫిక్ సిబ్బంది వెంటనే ఓ భారీ క్రేన్ సాయంతో వాటర్ ట్యాంకర్‌ను అక్కడి నుంచి తొలగింపజేశారు. వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ పద్మ

అంబర్‌పేట్: నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలో ఆయా డివిజన్లలో, వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. బాగ్ అంబర్‌పేట్ డివిజన్ బతుకమ్మకుంటలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పైపులైను పనులను స్థానిక కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పాదయాత్ర చేసి స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, జలమండలి అధికారులున్నారు.

అంబర్‌పేట డివిజన్‌లో..

డివిజన్ పరిధి నరేంద్రనగర్‌లో రూ. 18.50 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ షెడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పటేల్‌నగర్ రూ.6 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

కాచిగూడ: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బీజేపీ మహిళా మోర్చా కాచిగూడ డివిజన్ అధ్యక్షురాలు మాడిశెట్టి ప్రతిభ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నేతలు, మహిళా మోర్చా ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న సీఎం కేసీఆర్ మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అభివృద్ధి పనులు చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మదేవ్, కృష్ణాగౌడ్, నర్సింగ్ బాబు, సత్యనారాయణ తదితరులున్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి


షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం ఇందిరాపార్కులో కరాటే కోచింగ్ షెడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత విద్యతో పాటు క్రీడారంగంలో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.30 లక్షలతో నూతనంగా షెడ్ల నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు ముఠా జైసింహ, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, షరీఫ్ ఉద్దీన్, శంకర్‌ముదిరాజ్, గండు వెంకటేష్, మహ్మద్ అలి, నితిన్, ఉద్యాన శాఖ అధికారి భాస్కర్ తదితరులున్నారు.

మరాఠీలకు టికెట్ కేటాయించాలి !

కాచిగూడ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరాఠీలను గుర్తించి మరాఠీలకు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మరాఠ బావసార్ క్షత్రియ సమాజ్ రాష్ట్ర నాయకులు దిలీప్ ఘనాటే సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాచిగూడలో మరాఠీలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 33 జిల్లాల్లో 30 లక్షలకు పైగా మరాఠీలు నివసిస్తున్నారని, పార్టీ అభివృద్ధిలో మరాఠీల పాత్ర ఘనమీయంగా ఉందన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో అత్యధికంగా మరాఠీలు ఉన్నారని, మరాఠీలకు గోషామహల్ బీఆర్ఎస్ టికెట్ ఇస్తే గెలిపించుకుంటామన్నారు.

ఇళ్ల నిర్మాణానికి అనుమతినివ్వాలి


ధర్నాలో మాట్లాడుతున్న షాఆలం

ముషీరాబాద్: లంగర్‌హౌస్‌లోని అంబేడ్కర్‌నగర్‌లో తమ పట్టా భూముల్లో ఇళ్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించాలని అంబేడ్కర్‌నగర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షాఆలం, ప్రమిలాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో అంబేడ్కర్‌నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేడ్కర్‌నగర్‌లోని సర్వేనెంబర్ 403లో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం ఐదెకరాలు కేటాయించిందని, మొత్తం 120 మంది లబ్ధిదారులకు 60 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించి పట్టాలు అందజేసిందన్నారు. సదరు భూముల్లో తాము ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రయత్నించగా.. అప్పటి ధరకు స్థలాన్ని కేటాయించేది లేదని.. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం డబ్బులు చెల్లించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులు తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అప్పటి ప్రభుత్వాలు కేటాయించిన పట్టా స్థలాలలోనే ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజేశ్వరి, హజారుద్దీన్, అమీర్, యాకూబ్, సాధిక్, అలిఖాన్, నవీన్‌కుమార్ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిన స్థానిక నేతలు


నల్లకుంట నుంచి వెళ్తున్న బీజేపీ శ్రేణులు

నల్లకుంట: నిజామాబాద్‌లో ప్రధాని మోదీ బహిరంగ సభలో పాల్గొనేందుకు నల్లకుంట డివిజన్ నుంచి బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెళ్లారు. మంగళవారం జరిగిన సభకు బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు వనం రమేష్, నియోజకవర్గ కన్వీనర్ శ్యామ్‌రాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, నగర నాయకులు ఎం.బీ. కిశోర్ కుమార్, కేజే బాబు, లక్ష్మణ్‌కుమార్, నాయకులు వెంకటేష్‌గౌడ్ తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

అంబర్‌పేట్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో పేదల వైద్యానికి తనవంతు చేయూతనందిస్తానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బాగ్ అంబర్‌పేట బతుకమ్మకుంటకు చెందిన వసంతకు మంజూరైన రూ.60 వేల చెక్కును మంగళవారం గోల్నాకలో శ్రీనివాస్‌గౌడ్ తన కార్యాలయంలో అందజేశారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో పేదల వైద్యానికి చేయూతను అందిస్తున్నామన్నారు.


చెక్కు అందజేస్తున్న దూసరి శ్రీనివాస్‌గౌడ్

సర్టిఫికెట్ల ప్రదానం


సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే ఎగోపాల్

ముషీరాబాద్: ఆర్టీసీక్రాస్‌రోడ్స్‌లోని ముషీరాబాద్ ప్రభుత్వ ఐటీఐలో 3.0 స్పెషల్ క్యాంపెన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. 2021–23 బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ ఎం.హనుమానాయక్ విజ్ఞప్తి మేరకు కళాశాల ఆవరణలో విద్యార్థినులకు టాయిలెట్లు, ప్రహరీ నిర్మాణానికి నిధులు సమకూర్చాలని కోరగా.. దీనికి ఎమ్మెల్యే అంగీకరించారు. శిక్షణ అధికారులు జీ.ఎస్.రామానంద్, విశ్వబాలక్‌రెడ్డి, పీ.ఎల్.కార్తీక్‌కుమార్, ఎన్.మోహన్‌రెడ్డి, భరత్‌కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

విద్యుత్ ఐరన్‌బాక్స్ తొలగింపు


ఫుట్‌పాత్‌పై నుంచి తొలగించిన దృశ్యం

నల్లకుంట: నల్లకుంట న్యూ ఇందిరానగర్ ఉదయ్ కో– ఆపరేటివ్ కమ్యూనిటీహాల్ ప్రహరీని ఆనుకుని ఫుట్‌పాత్‌పై విద్యుత్ శాఖ ఓ ఐరన్‌బాక్స్‌ను ఏర్పాటు చేశారు. సోమవారం కమ్యూనిటీహాల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరయ్యారు. అనంతరం స్థానికులు ఐరన్ బాక్స్ సమస్యను వివరించగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన మంగళవారం ఐరన్ బాక్స్‌ను తొలగించారు.

ఏ- వన్ టీ కంపెనీకి మోస్ట్ పాపులర్ టీ అవార్డు


గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న దృశ్యం

కాచిగూడ: ఎషియా టు డే రిసెర్చ్ అండ్ మీడియా ఆధ్వర్యంలో సౌత్ ఇండియా స్థాయిలో 'ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్ –2023' ను ఇటీవల నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డులను అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోనే అత్యధిక స్థాయిలో వినియోగదారుల మన్ననలను అందుకున్న ఏ-వన్ టీ కంపెనీకి మోస్ట్ పాపులర్ టీ రిటేలర్ అవార్డు దక్కింది. ఏ-వన్ టీ కంపెనీ డైరెక్టర్లు జక్కి పటేల్, జాకీర్ పటేల్‌లు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1977లో ఏ-వన్ టీ కంపెనీ ప్రారంభమైందని, ప్రస్తుతం నగరంలో 9 బ్రాంచీలతో వినియోగదారులకు సేవలనందిస్తోందన్నారు. రిటేల్ రంగంలో మోస్ట్ పాపులర్ టీ రిటేలర్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు కృషిచేస్తామన్నారు.

సిల్ట్ కార్టింగ్ మిషన్‌తో మురుగు తొలగింపు

ముషీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం బస్తీల్లోని డ్రైనేజీ పైపులైన్లలోని పూడికను ఎత్తి పోసేందుకు నూతనంగా అందించిన సిల్ట్ కార్టింగ్ వాహనాల ద్వారా సిల్ట్‌ను రాంనగర్ డివిజన్‌లో తొలగించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం డివిజన్ అధ్యక్షులు ఆర్.మోజెస్ పరిశీలించారు. గతంలో పైపుల ద్వారా బయటకు తీసిన సిల్ట్‌ను ఎత్తి వేయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. ఈ సిల్ట్ కార్టింగ్ వాహనాలతో ఎప్పటికప్పుడు సిల్ట్‌ను తొలగించడంతో బస్తీలన్నీ పరిశుభ్రంగా ఉండటానికి అవకాశం ఉందన్నారు.


రాంనగర్‌లో సిల్ట్‌ను వాహనాల్లోకి తరలిస్తున్న సిబ్బంది

కుక్కల బెడద నుంచి కాపాడండి సారూ !

ముషీరాబాద్: కవాడిగూడ పరిధిలోని ఉన్నికోటలో కుక్కల బెడద తీవ్రంగా మారింది. ముఖ్యంగా మల్లయ్య హోటల్ నుంచి రాజ్‌కమల్ టెంట్‌హౌస్ వరకు నిత్యం స్కూల్‌కు వెళ్లే పిల్లలను కుక్కలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. స్కూల్‌కు వెళ్తున్న పిల్లలు, పాదచారులపైకి సుమారు 30 నుంచి 40 వరకు ఉన్న కుక్కలు మొరుగుతూ.. వారిపైకి పరుగెడుతున్నాయి. ఎప్పుడు ఏ గల్లీలోంచి ఏ కుక్క వస్తుందోనని భయంతో బస్తీవాసులు, స్కూల్ పిల్లలు బిక్కుబిక్కుమంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి కుక్కల నివారణకు త్వరగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



'బీఆర్ఎస్ పేదల ప్రభుత్వం'



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ మండల కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, 59 జీవో కింద ముగ్గురికి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద వర్గాల వారికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు వృద్ధులకు పెన్షన్, పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ, రాంనగర్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల పాటి మోజెస్, దామోదర్‌రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, ఆర్.వివేక్, కార్పొరేటర్ రచనశ్రీ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్లను పర్మనెంట్ చేయాలి


ధర్నాలో మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

ముషీరాబాద్: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎస్ఎంఆర్ ఫిక్స్‌డ్ పే సిబ్బందిని పర్మనెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీతో పాటు ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులందరికీ రూ.24 వేల వేతనం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రజల అవసరాలు, ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యంతో పాటు భవిష్యత్తులో కరోనా, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేది మున్సిపల్ కార్మికులేనన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేసి మున్సిపల్ కార్మికులకు అన్ని రకాల కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నర్సింహులు, ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిషన్, పాలడుగు సుధాకర్, ఆర్.వాణితో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిహార్ తరహాలో కుల జనగణన జరగాలి


హంసోల్ లక్ష్మణ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బిహార్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కుల జనగణన చేపట్టాలని బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హంసోల్ లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే సమగ్ర కుటుంబ సర్వే చేసిందని దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. బిహార్ రాష్ట్రంలో కులగణన జరిగాక బీసీలు 63 శాతం ఉన్నట్లు తేలిందని, రాష్ట్రంలో బీసీలు 65 శాతం ఉంటారన్నారు. బీసీల జనగణనతో పాటు అన్ని కులాల వారీగా జనాభా లెక్కలు తేల్చాలని కోరారు. బీసీలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను చేయాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంబేడ్కర్ ప్రకాష్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఈనెల 4న సికింద్రాబాద్‌లోని దోబీఘాట్ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే ఎస్సీ 57 ఉపకులాల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ఆర్పీఐ జాతీయ అధ్యక్షులు అంబేడ్కర్ ప్రకాష్ పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. మన టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ అశోక్‌నేత, ఎస్సీ 57 ఉపకులాల వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేష్ మోచీ, శ్రీకాంత్ వర్మ తదితరులున్నారు.

ఉచిత రక్తదాన, కంటి వైద్య శిబిరం


అంజన్‌కుమార్, ఏసీపీ యాదగిరి తదితరులు

ముషీరాబాద్: దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత బాకర్ హుస్సేన్ స్మారకార్థం 'ది జనరస్ ఫౌండేషన్ 'ఆధ్వర్యంలో రాంనగర్ డివిజన్ రిసాల కుర్షిద్ జాహీలో రక్తదాన, కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్, తలసీమియా, సికిల్ సొసైటీ, మ్యాక్స్ విజన్ ఆసుపత్రి, ఏఆర్‌కే డయగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు ఆర్.కల్పనాయాదవ్, ఎస్.ఎం.వాజీద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జూహేర్‌హుస్సేన్, సయ్యద్ ఆలమ్‌దార్ హుస్సేన్, కె.అంజియాదవ్, సయ్యద్ ముక్తార్ హుస్సేన్, సయ్యద్ ఏజాజ్‌హుస్సేన్, ఇషామ్‌హుస్సేన్ తదితరులున్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వండి !


మంత్రి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మామిడి సోమయ్య

కాచిగూడ: జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం మంగళవారం మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇళ్ల స్థలాల కోసం వేలాది మంది జర్నలిస్టులు సుదీర్ఘంగా ఎదురు చూస్తున్నారని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 9 ఏళ్లుగా ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేయడమే కాకుండా తాము సదస్సులు, సమావేశాలు, ధర్నాలు చేశామన్నారు. ఫెడరేషన్ నేతలు కె.పాండురంగారావు, ఉదయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

అణగారిన వర్గాలకు అండగా నిలుస్తాం!



ముషీరాబాద్: సమాజంలో దీనులు, పేదవారికి ఆర్థికంగా, వైద్యపరంగా సహాయ సహకారాలు అందించి పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తామని ఉప్పులూరి వంశస్థులు తీర్మానించారు. ఆదివారం చిక్కడపల్లిలో ఉప్పులూరి వెంకటాచలం, వెంకటరత్నమ్మ వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పులూరి గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్థసారధి, రవికుమార్ తదితరులు హాజరై మాట్లాడారు. అణగారిన వర్గాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని స్పష్టం చేశారు.

షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లోకి కనీస వేతనాలు సవరించాలి

చిక్కడపల్లి: షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలు సవరించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల సభ్యులు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్‌నదీమ్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకుడు మల్లికార్జున్, ఏఐటీయూసీ నాయకులు బాల్‌రాజ్, ఐఎఫ్‌టీయూ నాయకులు జె.సూర్య, ఐఎన్‌టీయూసీ ఎం.బీ. విజయ్‌కుమార్, టీఎన్‌టీయూసీ నాయకుడు ఎం.కే.బోస్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో వేతనాలను సవరించలేదని, దీనివల్ల సుమారు కోటిమందికి పైగా కార్మికులకు తీవ్రంగా నష్టపోతున్నారని దీన్ని సవరించాలని కోరారు.

ఘనంగా శంకర శర్మ జయంతి

నల్లకుంట: ప్రముఖ సంగీత విద్వాంసుడు, సరస్వతి సంగీత విద్యాలయం వ్యవస్థాపకుడు దివంగత పోపూరి శంకర శర్మ 103 వ జయంతిని బాగ్ అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా ఆలయం ధ్యాన మందిరంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వీణా విద్వాంసురాలు మల్లాది శాంతమూర్తి శంకర శర్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వీణావాద్య కచేరి, విద్యార్థుల శంకర శర్మ రచనల గానం ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మృదంగంపై కుమార్ వాద్య సహకారం అందించారు.